TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ...? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 235 | మంగళవారం 18-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా



2లో

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగి ప్రజలకు నష్టం జరిగితే.. పరిహారం ఇప్పించే అధికారం కోర్టులకు ఉంటుందా? లేదా కొత్త అణు చట్టంలోని పరిమితులే వర్తిస్తాయా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత సంస్థ చెల్లించాల్సిన పరిహారాన్ని రూ.3,000 కోట్లకు పరిమితం చేయడంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం ధర్మాసనం విచారించింది.



2లో

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

### రాహుల్ గాంధీకి ఊరట

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- ఈడీ, సీబీఐ నివేదిక సమర్పణకు బ్రేక్



2లో

# ప్రభుత్వ వైద్యులు అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్

- అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్
- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం
- పేదలకు ఉచిత వైద్యం, ఆహారం, వసతి
- 2027 డిసెంబర్‌లోపు 4 ఆస్పత్రుల పూర్తి
- ఆరు నెలలకు ఒక ఆస్పత్రి ప్రారంభం
- ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ తరహాలో నిర్వహిస్తాం



హైదరాబాద్: విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యాంశాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్ట =వ౧౧౧౨) అన్నారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్‌లో మర్రిచెన్నారెడ్డి టిమ్స్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

"ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. ప్రతి పేదవాడికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. మా పాలనలో ఆరోగ్య శ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం. రోగులతో పాటు ఆస్పత్రికి వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తున్నాం. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మ సార్థకం అయినట్లే. మన నర్సింగ్ స్టాఫ్‌పై జర్మనీ, జపాన్, దక్షిణకొరియా దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

2027 డిసెంబర్ 9లోపు ఉస్మానియా, ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్ ఆస్పత్రులను పూర్తిచేస్తాం. ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభిస్తాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లాగే వీటిని నిర్వహిస్తాం. రోగులకు 70 శాతం నర్సింగ్ సిబ్బంది, మిగతా 30 శాతం వైద్యులు సేవలు అందిస్తారు. ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్‌లో ఎక్కువ నిధులు ఇస్తున్నాం. ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో అదనపు సేవలు అందిస్తే ప్రోత్సాహకాలు ఇస్తాం. కష్టం వస్తేనే సంక్షేమ పథకాలు ఉచితంగా పొందాలని అనుకుంటారు. గౌరవంగా బతకాలి, కష్టపడాలి అని ప్రజలు కోరుకుంటారు. సంక్షేమ పథకాలు తగ్గించాలంటే ప్రజలు స్వతంత్రంగా బతికేలా అవకాశాలు కల్పించాలి" అని రేవంత్ అన్నారు.



## ఆగస్టు 30 నుంచి కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమం

తిరుమల: రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు కారీరిష్టి యాగం (వరుణ యాగం), వరుణజపం, పర్జన్యశాంతి (ఇంద్ర యాగం) హోమాలను తితిదే నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్తపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 3న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ధర్మగిరి వేద విజ్ఞన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



2లో

## 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

### అధికారుల తరఫున సారీ: మంత్రి పొంగులేటి




- ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించాలనే ఉద్దేశం లేదు
- నాలుగు జిల్లాల నుంచి 750 దరఖాస్తులు
- నిషేధిత జాబితా అప్‌డేట్‌లో పొరపాటు
- ప్రైవేట్ ఆస్తులను 22ఏ నుంచి త్వరలో తొలగిస్తాం
- ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ: 18005994788
- భూములు సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందొద్దు

2లో

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు
- ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది



2లో

## డీఎస్సీపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

### మంత్రి అచ్చెన్నాయుడు

- నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- డీఎస్సీపై 300 కోర్టు కేసులు వేశారు
- ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యువత భవిష్యత్తుతో రాజకీయం చేయొద్దు



2లో

## అమరావతి పనులు వేగవంతం

- మంత్రి పొంగూరు నారాయణ
- 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- రూ.41,187 కోట్ల రుణం సమీకరణ
- రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులు



2లో

# ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: పవన్



- ఘటనపై పవన్ కల్యాణ్ విచారం
- గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు
- అవసరమైతే ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సేవలు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు
- బాధిత కుటుంబానికి అవసరమైన వైద్య సాయం
- సమస్యలకు పరిష్కారం ఉంటుందని పవన్ సూచన

పిఠాపురం : రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు.

2లో

# సంపాదకీయం

## బహుళార్థక రంగస్థల కవిత 'నీలవేణి'



"ఈ పిచ్చి ప్రపంచం లాగే నువ్వు కూడా ఎందుకురా ఈ ప్రేగులెముకల దేహం కోసం మరణిస్తావు?"..."మీరంతా కళ్ళు ఉన్న గుడ్డివాళ్ళు. అందుకే ఇంత హింస, ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నా సబ్ ఠీక్ హై అంటున్నారు. మేం చూడగలిగే గుడ్డి వాళ్ళం"..."మేం చేస్తే నేరం. మీరు చేస్తే చట్టబద్ధం, మేం చేస్తే కామం, మీరు చేస్తే శృంగారం"... ఇలాంటివి మరెన్నో తాత్విక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంఘర్షణలను అత్యంత కళాత్మకంగా, యిప్పటివరకు ఏ తెలుగు నాటకమూ ప్రదర్శించని విధంగా, ఒక మహా అద్భుత ఇంద్రజాల ప్రదర్శన లాగా తన జనపదం నాటక రిపర్టరీ ద్వారా, తాను రచన చేసి, పరికల్పన, దర్శకత్వం చేసి 'నీలవేణి' నాటకాన్ని ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించాడు శ్రీనివాస్ దెంచనాల. ప్రాథమిక ప్లాట్ కోసం గొల్లపూడి మారుతీరావు నాటకం 'కళ్ళు'ను వాడుకున్నాను అని చెప్పాడు.

'నీలవేణి' సాంఘిక, పౌరాణిక, తాత్విక, శాస్త్రీయ, జానపద లక్షణాల సంయోగం. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసి కొడిగట్టుతున్న నాటకపు దీపాన్ని దేదీప్యమానం చేసింది. మసక చీకటి నేపథ్యంలో నీలిరంగు దీపాల కాంతిలో రంగస్థలం మీద ఆరంభమై ప్రేక్షకుల ఉత్సుకతను తారాస్థాయికి తీసుకుపోయింది. కాంతులు విరజిమ్మే కనకదుర్గ విగ్రహం ముందు కళాకారుల గానం, నృత్యం కనకదుర్గామాతను ఆవాహన చేస్తూ సాగే అభినయం శాస్త్రీయ సంస్కృత నాటకపు 'నాంది' 'ప్రస్తావన'లను తలపింపచేసింది. విగ్రహం నుండి కనక దుర్గ ప్రత్యక్షం అవడం ఒక కన్నుల పండగ. ఆరంభంలోను అంతిమ దృశ్యంలోను నీలవేణి రంగడిని చంపవద్దని వారించినప్పుడు, దేవత మానవులతో కలిసి సంభాషించడం, అదీ సామాజిక న్యాయం కోసం, ఇది తెలుగు నాటకరంగంలో అపూర్వ ఘట్టం.

ఒక వృద్ధ అంధ భిక్షకుడు చీకట్లో నడిచేవారిని జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని పదే పదే హెచ్చరిక చేయడాన్ని దర్శ కుడు సంగీతంలోని తీవటత్థుఅఅ లాగా వాడుకొని భౌతిక, స్థానిక, తాత్విక స్థాయిని, యూనివర్సల్ స్థాయిని దాటించి ఒక మార్మిక స్థాయికి తీసుకుపోతాడు ప్రేక్షకుడిని. ప్రతీ దృశ్యమూ ఒక కవితా ఖండికను చూసిన అనుభూతిని అందిస్తుంది. ఈ నాటకంలోని మౌలిక అంశం మనసుకూ, శరీరానికీ మధ్య సంఘర్షణే అయినప్పటికీ, దేహం అశాశ్వతతత్వాన్ని వివరించి, మహా ఆశ్చర్యంగా నాయకుడు (అలం సందీప్) క్లైమాక్స్‌లో కళ్ళల్లో త్రిశూలాన్ని దించుకున్నాక పారడాక్సికల్‌గా ప్రఖ్యాత గాయకుడు జంగిరెడ్డి గొంతుతో నేపథ్యంలో "నీ రక్త మాంసపు ప్రేగులెముకల దేహమును జూసే ప్రేమిస్తినీ" అని వినడం లోని రసానుభూతిని నాటకాన్ని చూసి మాత్రమే పొందగలం. ప్రేమకీ--కామానికీ, స్వేచ్ఛకూ--కట్టుబాటుతనానికీ, గ్రామానికీ--నగరానికీ, విలువలకూ--కెరీరిజంకూ ఉన్న సంఘర్షణనూ అనివార్య బంధాన్నీ ఏక స్థల కాల సందర్భంలో చూపించడం దర్శకుడి ఊహా నైపుణ్యానికి నిదర్శనం. నాటక కథ సాధారణమైనదే అనిపించినా దర్శకుడి తిరుగుబాటు ధోరణి చాలామందిని రస వ్యాకులతకు గురిచేస్తుంది. ప్రదర్శనశైలిలోని ప్రాచీన సంస్కృత, జానపద, ఆధునిక సంప్రదాయాల మేళవింపు, వస్తువులోని బహుళ వస్తువులు మన తెలుగు నాటకానికి ఒక అసాధారణమైన ఆధునికానంతరతను ఇస్తున్నాయి.

అయిదుగురు అంధ భిక్షకులు హైదరాబాద్ నగర పొలిమేరల్లో శిథిల కనకదుర్గ గుడి పక్కన నివసిస్తూ రకరకాల మోసాలకు గురవుతుంటారు. నాటకంలో మొదటి మలుపు గుడ్డివాళ్ళకు చూపు తెప్పించే డాక్టర్ పక్క ఊరికి రావడం. ఆ గుడ్డివాళ్ళందరూ తమలో యువకుడైన రంగడి మీద పూర్తి విశ్వాసంతో తాము కూడబెట్టుకున్న డబ్బుతో అతనికి శస్త్రచికిత్స చేయిస్తారు. కానీ చూపు వచ్చిన రంగడి మనస్తత్వంలో విపరీతమైన మార్పు వస్తుంది. అది అతన్ని ప్రేమించిన నీలవేణి (మామిడి శ్రీలక్ష్మి)తో సహా అందరినీ దుఃఖాగ్రహానికి గురిచేస్తుంది. చూపు వచ్చిన రంగడు తను జీవించిన పరిసరాలను అసహ్యించుకొని, వాళ్ళను వదిలేసి తన దారి తాను చూసుకొని వెళ్ళిపోయినాక కూడా, నీలవేణితో ఉన్న ప్రేమ, శృంగార సంబంధాలను తెంపుకోలేకపోతాడు. అటు డబ్బు మీది వ్యామోహంతో తనను నమ్ముకున్న గుడ్డివాళ్ళను మోసం చేసి, వాళ్ళచేతనే భిక్షాటన చేయించి, కళ్ళున్న వాళ్ళను గుడ్డివాళ్ళుగా నటింపజేసి వాళ్ళ చేతనే డబ్బు సంపాదించే వ్యాపారం చేసి, రంగడు ఎమ్మెల్యేగా ఎన్నికవుతాడు. ఎంత సంపాదించినా, గొప్ప పదవిని దక్కించుకున్నా, నీలవేణి పట్ల అతనికి ఉన్న కోరిక, ప్రేమ అతన్ని విచక్షణా జ్ఞానం కోల్పోయేట్టు చేసి ఆమెను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఆమె చేత నిరాకరింపబడతాడు. అతని మీద నమ్మకం పోయిందని, అతను ఇదివరకటి రంగడు కాదని నీలవేణి తేల్చిచెప్పినా వినకుండా మీదకు వస్తుంటే, ఆమె ఆగ్రహించి కనకదుర్గా మాత త్రిశూలంతో అతని కళ్ళు పీకేయబోతుంది. దుర్గ ప్రత్యక్షమై చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజల అభిప్రాయం అడుగుతుంది. ప్రజలు వాడి వాదన వినకుండానే వాణ్ని ఎన్‌కౌంటర్ చేయాలి అనడం ద్వారా మన సంఘంలోని మాస్ హిస్టీరియా బట్టలు విప్పుతాడు దర్శకుడు. తల్లి ఆదేశం ప్రకారం నీలవేణి రంగణ్ణి క్షమించి వెళ్ళిపొమ్మంటే, నీలవేణి మీది కోరికను, ప్రేమను చంపుకోలేని రంగడు తీవ్ర మానసిక సంఘర్షణలో తన కళ్ళు తానే పొడుచుకుంటాడు. మళ్లీ గుడ్డివాడై తన అంధ భిక్షక గుంపులో కలిసిపోతాడు. చీకటిలో నడిచేవారు జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని చేసే నాటకారంభ హెచ్చరికతో నాటకం ముగుస్తుంది. క్లైమాక్స్‌లో షేక్స్పియర్ వంటి వారు వాడిన సాలిలాక్వీ (ఆత్మభాషణం)ని వాడడం, అది కూడా శ్రీశ్రీ కవితను పునర్నిర్మించి వాడడం, ఒక అద్భుతం. పతాక సన్నివేశం ప్రఖ్యాత గ్రీకు విషాదాంత నాటకకర్త సాఫోక్లిస్ రాసిన 'ఈడిపస్ రెక్స్' నాటకంలోని అపరాధ భావ సంఘర్షణతో ఈడిపస్ తన కళ్ళు తానే పొడుచుకుని గుడ్డివాడు అవడాన్ని గుర్తుకు తెచ్చింది.

ఈ నాటకం భారతీయ సంస్కృత, జానపద కథాగాన శైలినీ, నృత్యరూపక శిల్పాన్ని మిశ్రమించుకున్న ఒక సరికొత్త ఆధునికానంతర నాటక శైలిని సృష్టిస్తుంది. ప్రేక్షకుడిని దుఃఖ, బీభత్స రసాత్మకంగా రంజింప చేస్తుంది. పౌరాణిక, తాత్విక లక్షణాలతో పాటు సామాజిక, వ్యక్తిగత సంఘర్షణను, రాజకీయ దృక్కోణాన్ని కళాత్మకంగా ప్రదర్శించడం కోసం దర్శకుడు కర్ణాటక యక్షగానన్నీ, తెలంగాణ జానపద రీతుల్ని, నిర్వచనంలో ఇమడని మనిషి ఎత్తు కనకదుర్గ విగ్రహాన్నీ, అద్భుత కాంతివిన్యాస వైభవాన్నీ, కవితాత్మక--ప్రతీకాత్మక--చిత్రాత్మక రసమయ సంభాషణలనూ వాడుకున్నాడు. కళ్ళు వచ్చిన రంగడు తన అంధ ప్రేయసికి ప్రకృతి సౌందర్యం చూపించే దృశ్యంలో వేదికపై చంద్రుడినీ, నదినీ, పూలతోటను ఒకేసారి సృష్టించడం నాటకానికి తలమానికం. ఇక్కడ దేవులపల్లిని వాడుకోవడం అపురూపం. కనకదుర్గకు కర్ణాటక యక్షగాన దుస్తులు, ఆహార్యం, ఛండే దరువులకు నాట్యం, ఫైబర్ దుర్గ మాయమై నటి దుర్గ ప్రత్యక్షమవడం మనకు మహానుభూతి. ఈ నాటకం శ్రీనివాస్ దెంచనాలను మరొక్కసారి జాతీయస్థాయి దర్శకుడిగా నిలబెట్టింది. ఈ నాటకంలోని ప్రయోగాలు భవిష్యత్తు ప్రయోక్తలకు, నాటక రచయితలకు, ప్రయోగకర్తలకు మార్గదర్శకంగా ఉంటాయి.అటు ఆధునికానంతర కవిత్వంలోనూ, ఇటు నాటక రంగంలోను నలభై రెండేళ్ళుగా కృషి చేస్తున్న దెంచనాలకు ఈ రెండు తప్ప వేరే ప్రపంచాలు లేవు.

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఫలితాలను వెల్లడించామని, అభ్యర్థుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

**ఎలాంటి లోపాలు లేవు**

నోటిఫికేషన్‌లో గానీ, నియామకాల్లో గానీ ఎలాంటి లోపాలు లేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టు కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని, కూలీలతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ అభ్యర్థుల ప్రతిభను కించపరుస్తున్నారని, దీనిపై ఉపాధ్యాయులే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.

**అసెంబ్లీ చర్చకు సవాల్**

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. డీఎస్సీ అంశంపై చర్చించే ధైర్యం ఉంటే సభకు రావాలని, అసెంబ్లీలో వాస్తవాలు మాట్లాడకుండా బయట అనవసర వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

**జవాబుదారీతనమే ప్రాధాన్యం**

ప్రజల పట్ల పూర్తి బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తులోనూ విద్యా విధానంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## డీఎస్సీపై మాట్లాడే అర్హత

# వైకాపాకు లేదు

**అమరావతి, ఆగష్టు 17 :**

ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి మోసం చేసిన వైకాపాకు, బొత్స సత్యనారాయణకు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. శాసనమండలిలో బొత్స చేసిన వ్యాఖ్యలకు ఆయన బదులిచ్చారు.

**కోర్టు కేసులతో అడ్డంకులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే, ఆ ప్రక్రియను అడ్డుకునేందుకు వైకాపా 300 కేసులు వేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తుంటే అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరిని చూపుతోందని తెలిపారు.

**చర్చకు సిద్ధం**

డీఎస్సీపై శాసనమండలిలో ఎప్పుడైనా సమగ్ర చర్చకు సిద్ధమని, వైకాపా పాలనలోని నిర్వాకాలపై బుక్‌లెట్ ఇస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరచవద్దని, నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయం చేయడం మానుకోవాలని తెలిపారు.

## అమరావతి పనులు వేగవంతం

**అమరావతి, ఆగష్టు 17 :**

అమరావతి రాజధానిలో 119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులకు గాను 97 పనులు ప్రారంభమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రూ.41,187.70 కోట్ల రుణాలు సమీకరించామని పేర్కొన్నారు.

**ప్లాట్ల కేటాయింపు పూర్తి**

ల్యాండ్ పూలింగ్ కింద 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు 98 శాతం పూర్తయిందని, వాటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.2,248.02 కోట్ల కౌలు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

**గ్రామాల్లో మౌలిక వసతులు**

రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి పనులు చేపడుతున్నామని, ఆగస్టు 27న టెండర్లు ఖరారు చేస్తామని తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

## 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

హైదరాబాద్: ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడారు. "22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగింది. అధికారుల తరపున క్షమాపణలు కోరుతున్నాం. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దు" అని పొంగులేటి అన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

2026: మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరపున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.

అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు

ఆర్టీసీ తరపున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టిలాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ కూడా ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయం

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

మొదటిపేజీ తరువాయి

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో నివేదికను అలహాబాద్ హైకోర్టులో సమర్పించొద్దని ఈడీ, సీబీఐలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ జరిగేవరకు ముందుకు తీసుకువెళ్లొద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది. ఆగస్టు 20న జరగాల్సిన విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ విషయం అంత తీవ్రమైనదైతే.. ఇన్నాళ్లూ దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం వహించాయని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన భాజపా నేత దర్యాప్తు సంస్థలకు చేసిన ఫిర్యాదుపై గతంలో అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేసి, నివేదిక సమర్పించాలని ఈడీ, సీబీఐలను ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. రాహుల్ గాంధీ సుప్రీం కోర్టు (రాబజూతీవవవ జశీబతీ)ను ఆశ్రయించారు. కేసును దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది.

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు ఈ చట్టాన్ని సవాల్ చేశారు.

అణు ప్రమాదం జరిగితే బాధ్యత వహించే సంస్థలపై పరిమితుల (శాంతి చట్టం ద్వారా) వల్ల.. భద్రత విషయంలో నిర్లక్ష్యానికి అవకాశం ఉంటుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న చీఫ్ జస్టిస్ (జస్ట్రఅవట జీబర్‌అఎవ) సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. "ప్రమాద బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించకుండా ఆ చట్టం అడ్డుకోగలదా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి అణు విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకే ఈ పరిమితిని విధించినట్లు అభిప్రాయపడింది. అణు ప్లాంట్ల పర్యవేక్షణ సంస్థ నియామకాల్లో పారదర్శకతపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నియంత్రణ సంస్థ సభ్యుల నియామకంలో ప్రయోజనాల సంఘర్షణ (జశీఅటశ్రీఱషీ శీట ×త్‌వతీవర్) ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కీలక అంశాలపై తదుపరి విచారణలో కేంద్రం ఇచ్చే వివరణపై స్పష్టత రావాల్సి ఉంది. అణు రియాక్టర్లకు సంబంధించి 'సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ' (శాంతి) చట్టం-2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

"షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లు నిర్వహించాయి. 200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా తెలిపారు.

ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు.

ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ (రాదీచీ) అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

# ఏఈ కుటుంబం

# ఆత్మహత్యాయత్నం..

బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా?

తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా?

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారు.22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి "సారీ" అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ప్రజల జీవితాలతో ముడి పడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, "సారీ" చెప్పి తప్పించుకుంటే సరిపోదు రేవంత్ రెడ్డికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారనీ

బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలి.

ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
18-08-2026

# సిద్దిపేటలో లేడీ కిల్లర్

- ఏసీపీ రవీందర్‌రెడ్డితో కలిసి కేసు వివరాలను వెల్లడిస్తున్నసీపీ రష్మీ పెరుమాళ్
- మైనర్ కుమారుడితో కలిసి ఘాతుకాలు
- కిరాణ దుకాణానికి వచ్చే ఒంటరి మహిళలే టార్గెట్
- ఇప్పటి వరకు ఇద్దరి దారుణ హత్య.. మరో నలుగురి హత్యకు ప్లాన్ ,కేసు వివరాలు వెల్లడించిన సీపీ రష్మీ పెరుమాళ్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 17

డబ్బు, బంగారం కోసం వరుస హత్యలకు పాల్పడుతున్న లేడీ కిల్లర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం సిద్దిపేట పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏసీపీ రవీందర్‌రెడ్డితో కలిసి సీపీ రష్మీ పెరుమాళ్ కేసు వివరాలను వెల్లడించారు. దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ శివారు రోడ్డు పక్కన ఈ నెల 8న పాక్షికంగా కాలిపోయిన గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలు భూంపల్లిలోని డబుల్ బెడ్రూం కాలనీలో నివాసముండే అతికం విజయ (45)గా పోలీసులు గుర్తించారు. విచారణలో భాగంగా సీసీ కెమెరాల ద్వారా భూంపల్లి గ్రామానికి చెందిన చాకలి రజిత, ఆమె కుమారుడిని నిందితులుగా గుర్తించారు. వీరు స్థానికంగా కిరాణ దుకాణం, టీస్టాల్ నిర్వహిస్తున్నారు. రజిత భర్త అనారోగ్యంతో బెడ్‌పై ఉంటున్నాడు. రజిత తన మైనర్ కుమారుడితో కలిసి ఒంటరి మహిళలను హత్య చేసి, బంగారు ఆభరణాలు దొంగిలించి, వాటిని విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే వీరి ఇంటికి దగ్గర్లో ఒంటరిగా ఉంటున్న అతికం విజయ ఈ నెల 8న కిరాణ షాప్‌నకు రాగా ముందస్తు ప్రణాళిక ప్రకారం లోపలికి పిలిచి ఆమెను హత్య చేసి బంగారు ఆభరణాలు తీసుకున్నారు. అదే రోజు రాత్రి మృతదేహాన్ని ఎక్స్ఎల్ వాహనంపై రామక్కపేట శివారులో పెట్రోల్ పోసి కాల్చేశారు. ఈ ఏడాది మే 28న వీరి ఇంటి దగ్గర్లో నివాసముండే కుంట రేఖ కూడా కిరాణ షాపునకు రాగా ఆమెను కూడా హత్య చేసి, అచ్చుమాయిపల్లి గ్రామ శివారులో కాలి?చవేశారు. 2025 జూన్‌లో భూంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఉదయం వాకింగ్ చేస్తుండగా ఆమెపై దాడి చేసి 5 తులాల బంగారు పుస్తెలతాడును చోరీ చేశారు. మరో నలుగురు మహిళలను కూడా హత్య చేసి, వారి నుంచి బంగారం చోరీ



చేయాలనే ప్రణాళిక రూపొందించినట్టు పోలీసుల విచారణలో చెప్పింది. అయితే అనారోగ్యంతో మంచంపై ఉన్న భర్తను కూడా హత్య చేయాలని నిందితురాలు ప్రణాళిక రచించిందని, ఇందుకు ఇన్సూరెన్స్ చేయించాలని ప్లాన్ చేసిందని పోలీసులు తెలిపారు. నిందితురాలిని అదుపులోకి తీసుకొని ఆమె నుంచి రూ. 10 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

హత్యల కోసం కుమారుడికి జిమ్ ఏర్పాటు..మహిళలను హత్య చేయడానికి కుమారుడిని అన్ని విధాలుగా సిద్ధం చేసింది. దుకాణంలోనే జిమ్‌ను ఏర్పాటు చేయించి కొడుకుతో వ్యాయామం చేయించేది. దుకాణంలో పలు రకాల వ్యాయామ పరికరాలను పోలీసులు గుర్తించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ:

- రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు: అక్కెనపల్లి భాస్కర్.




రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 17 ప్రజా దివాస్

భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి భాస్కర్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మికులు, అధిక సంఖ్య లో పాల్గొన్నారు. నూతన పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. నూతనం గా ఎన్నుకోబడ్డ భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు గా సోమిశెట్టి నవీన్, ఉపాధ్యక్షులుగా షేక్ ముస్తఫా, గోట్ల వికాస్, ప్రధాన కార్యదర్శిగా అక్కెనపల్లి మల్లేశం, కోశాధికారులు తాళ్ల గణేష్ ,ఎండి బషీర్, కాదశివ సలహాదారులు గా పోతురాజుల రవి, ఎండి అనిష్ భోగసాయి, షేక్ బాబు, ఎదునూరి ప్రశాంత్, ఎదుల్లా భద్ర జహీర్, చిలుక నరసింహ, మల్యాల రాజయ్య, మాచరెడ్డి శివారెడ్డి, ఎండి ఇలియాస్ ఖాయీతి ,హనుమవ్వ, ఎస్ కే కాసింబి, సింగారం శ్రీనివాస్, బచ్చపల్లి కుమార్, ఎం.డి ముఖి పద్మ లక్ష్మి, రాజవ్వ, సుందర్ చందు, నరసయ్య రాజు, శంకరులు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకాలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేస్తే ఊరుకోం

ముస్తాబాద్/ ఆగస్టు17 ప్రజా దివాస్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలనేటువంటి కుట్ర చేస్తున్నదన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ప్రస్తుతానికైతే నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. ఈ విషయమై హైకోర్టులో పిటిషన్ దాఖలైనప్పుడే ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రిన్సిపల్ సెక్రెటరీ , లా సెక్రటరీ పిలుచుకొని ఆ పిటిషన్ పై ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించకుండా ఈ పథకాలు నిర్వీర్యం చేయాలనే కుట్ర చేసిందని దీనివెనక రేవంత్ రెడ్డి హస్తం ఉందని వారు అన్నారు. కేసీఆర్ పెట్టిన ఒక చరిత్రాత్మకమైన స్కీంలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లని, ఈ పథకాల వెనుక కేసీఆర్ ఒక లోతైన విశ్లేషణ చేసి పథకాలను పెట్టారని, ఉద్యమ సమయంలో




గ్రామాల్లో నాయకులు తిరుగుతున్నటువంటి సందర్భంలో నిరుపేద గిరిజన, ఎస్సి, బిసి పేద ఆడబిడ్డల పెళ్లి చేయడానికి పడుతున్నటువంటి అవస్థలను కండ్లరా చూసి, అలాగే గిరిజన ప్రాంతాల్లో చిన్నపిల్లలకు బాల్య వివాహాలు చేయడాన్ని గమనించి ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉంటామనే, బాల్యవివాహాలు అరికట్టాలనే ఆలోచనలతో మొదలు పెట్టినటువంటి పథకం అన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 13 లక్షల పేద కుటుంబాలు లబ్ది పొందాయని, ఇలాంటి మంచి పథకాన్ని ఆపాలని జరుగుతున్నటువంటి కుట్ర చూస్తే బాధేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టి పథకం నిర్వీర్యం కాకుండా చూడాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పెద్ద మొత్తంలో ఉద్యమిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎండి. నవాజ్, పట్టణ యూత్ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, కోడె శ్రీను, పల్లె సత్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లైన్ మెన్ ను సన్మానించిన గ్రామ ప్రజలు

ముస్తాబాద్/ ఆగస్టు 17 ప్రజా దివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి చెందిన ఎస్ డి టి సి ఎల్ అసిస్టెంట్ లైన్ మెన్ ఆగస్టు 15న బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందుకున్న సందర్భంగా వెంగల్ రెడ్డిని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వెంగల్ రెడ్డి సేవలను అభినందిస్తూ పలువురు నాయకులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బైతి నవీన్, కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్రం మహేష్, అంతడుపుల మంజుల దేవయ్య గ్రామ ప్రజలు బైతి యాదగిరి, బైతి కనకయ్య, మధునూరి, రాజలింగయ్య పరశురాములు, తదితరులు పాల్గొన్నారు

# యూరియా బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

ముస్తాబాద్/ ఆగస్టు 17 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నేడు ప్రారంభమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పోతుగల్ గ్రామానికి చెందిన రైతు దొంతనేని మాధవరావు యూరియా బుకింగ్ యాప్ వలన సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆ రైతు మాట్లాడుతూ నేను 30 ఎకరాల భూమిని వ్యవసాయం చేస్తున్నాను ఇప్పటివరకు 20 ఎకరాలు నాటు వేశాను కలుపు పూర్తి అయిన యూరియా దొరకక నిత్యం షాపుల వెంబడి తిరగాల్సిన పరిస్థితి యూరియా ఎప్పుడు వస్తుందో తెలియదు సామాన్య ప్రజలకు ఈ యాప్ ద్వారా బుక్ చేయడం తెలవక నానా తంటాలు పడుతున్నారు మండలంలోని రైతులందరికీ సరిపడే యూరియాను తెప్పించి పాసుబుక్కుల ఆధారంగా రైతులకు యాప్ లేకుండా మాన్యువల్ గా పంపిణీ చేయాలని యూరియా కొరత వలన రైతులు నిత్యం షాపుల ఎదుట పడిగాపులు కావలసిన పరిస్థితి అలాగే కొన్ని సందర్భాలలో యాప్ కూడా సక్రమంగా పనిచేయక టెక్నికల్ ప్రాబ్లం వలన ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతిలో రైతులకు యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు

# తాడు ఆట పేరుతో భక్తులను మోసం చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్.

- అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం:వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17

నిందుతుల వివరాలు.

A-1: రాయపురం సురేందర్, s/o మల్లయ్య, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, ఐనవోలు గ్రామం & మండలం, హనుమకొండ జిల్లా.

A-2: పల్లకొండ దేవేందర్, s/o సూరయ్య, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి: మిల్లర్ ఆపరేటర్, ఆత్మకూరు గ్రామం & మండలం, హనుమకొండ జిల్లా. ఈసందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఐనవోలు గ్రామానికి చెందిన సురేందర్ మరియు హనుమకొండ జిల్లా




ఆత్మకూరు గ్రామానికి చెందిన దేవేందర్ అనే ఇద్దరు వ్యక్తులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులను లక్ష్యంగా చేసుకుని "తాడు ఆట" పేరుతో జూదం నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసి తాడు ఆట నిర్వహిస్తున్న ప్రదేశంపై దాడి చేసి తాడు ఆటతో జూదం నిర్వహిస్తున్న సురేందర్ మరియు దేవందర్ లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి తాడు ఆటకు ఉపయోగించే సామగ్రి, అప్పర పెన్సిళ్లు, నగదు రూ. 2,000/-ను స్వాధీనం చేసుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. భక్తుల అధికంగా వచ్చే ప్రాంతాల్లో అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడటం, జూదం నిర్వహించడం, ఇతర చిన్నచిన్న నేరాలకు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ సూచించారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
18-08-2026

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలి: సిరిసిల్ల ఆర్డీఓ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నా

-కేటీఆర్ పిలుపుతో కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు పథకాల అమలుకై భారీ నిరసన

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 17



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరటనిచ్చే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదని, వీటిని వెంటనే పునరుద్ధరించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి. ఆర్డీఓ ఆఫీస్ ముందు నిర్వహించిన ఈ ధర్నాలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

# పట్టణంలోని అక్రమ పశువధ, అనుమతులు లేని కళ్యాణి బిర్యానీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

– గడప కిషోర్ రావు జిల్లా కార్యదర్శి విశ్వ హిందూ పరిషత్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17




వేములవాడ పట్టణంలోని గోవధశాలలు, అక్రమ పశువధ మరియు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ వేములవాడ అర్బన్ మండల అధికారులకు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు వినతిపత్రం సమర్పించారు. వేములవాడ రాజన్న దేవస్థానానికి కోడె మొక్కులు చెల్లించే ప్రత్యేక సంప్రదాయం ఉన్నందున గోవులు, కోడెలను భక్తులు పవిత్రంగా భావిస్తారని తెలిపారు. పశు వైద్యాధికారి ధృవపత్రాలు, సంబంధిత అనుమతులు లేకుండా పశువధ జరుగుతున్నట్లయితే వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లు, ఇతర మాంస విక్రయ కేంద్రాలపై కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టణ ప్రజలు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించాలని గడప కిషోర్ రావు విజ్ఞప్తి చేశారు.

# కొండగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొని 20 మందికి గాయాలు

ఐదుగురి పరిస్థితి విషమం

మల్యాల మండలం కొండగట్టు / ప్రజాదివాస్ ఆగస్టు 17




జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం చేయాలి

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
– ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీని ఐడీఓసీ నుంచి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 17

ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టోల్ ఫ్రీ నంబర్ 1097, క్యూ ఆర్ కోడ్ తో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ర్యాలీ ఐడీఓసీ నుంచి మొదలై సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా మానేరు వంతెన వరకు చేరుకొని.. తిరిగి ఐడీఓసీకి చేరుకొని ముగించారు. ఈ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 12వ తేదీన మొదలు కాగా, ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు వైద్యం, మందులు, కౌన్సెలింగ్ పై వివరించాలని తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని




ఆదేశించారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బావుసాయిపేటలో ఫామ్ పాండ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా

– రైతులకు అదనపు ఆదాయం, వర్షపు నీటి సంరక్షణకే ఫామ్ పాండ్లు: సర్పంచ్

కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 17

కోనరావుపేట బావుసాయిపేట గ్రామంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు నీటి సంరక్షణ లక్ష్యంగా రైతు తిక్కల బాబు పొలంలో ఫామ్ పాండ్ కాంపౌండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ.. వర్షపు నీటిని నిల్వ చేస్తూ భూగర్భ జల మట్టాన్ని



పెంచడంలో ఫామ్ పాండ్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు అదనపు ్షయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఫామ్ పాండ్ నీటిని ఉపయోగించుకుని ఒకవైపు చేపల పెంపకం, మరొకవైపు చిన్న తరహా తోటలు ఏర్పాటు చేసుకుని కూరగాయల సాగు చేపట్టవచ్చని సూచించారు.అంతేకాకుండా, తీవ్రమైన ఎండలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ పాండ్‌లో నిల్వ ఉన్న నీటిని అత్యవసర వ్యవసాయ అవసరాలకు, తోటల సాగుకు వినియోగించుకోవచ్చని వివరించారు. రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు భూగర్భ జలాల పెంపకానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, పంచాయతీ కార్యదర్శి రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్య, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

– డిప్లమాను ఐటిఐలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకొని జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి: ూఖీ× జిల్లా మల్లారపు ప్రశాంత్..

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 17

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలపడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (౯ూఖ) పేరిట శక్తి పాలసీని తీసుకువచ్చి డిప్లమా కోర్సులను ఐటిఐ ఏటీసీలతో అనుసంధానం చేయడం సరికాదని అన్నారు. అదే విధంగా విద్యారంగంన్నీ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ పేరుతో ూదీఱు ను తొలగించే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలనీ హితవు పలికారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో పాలిటెక్నిక్ విద్యార్థులను కార్మికులుగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు జీవో నంబర్ 97 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. అదేవిధంగా స్కిల్ యూనివర్సిటీ పేరుతో విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడటం బాధాకరమని అన్నారు. పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్




కోర్సులుగా అప్గ్రేడ్ చేయాల్సింది పోయి డి గ్రేడ్ చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని డిమాండ్ చేశారుప్రభుత్వం విద్యార్థుల సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తు పోరాటాలకు సన్నదమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, సాయిరాం, అక్షిత, ప్రణవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే కళ్యాణలక్ష్మిని రద్దు చేయొద్దు: బీఆర్ఎస్ డిమాండ్

– తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ..
– తహసీల్దార్‌కు బీఆర్ఎస్ మహిళ విభాగం వినతిపత్రం

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17

తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ, ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని నాయకులు బిగ్గరగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలిచాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. వీటిపై ఎలాంటి షరతులు విధించకుండా, ఎలాంటి కుట్రలు చేయకుండా లబ్ధిదారులందరికీ సహాయం అందేలా



పథకాలను కొనసాగించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మహిళా కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# చెల్లి ప్రేమ వివాహంపై కక్ష.. వ్యక్తిపై కత్తితో హత్యాయత్నం చేసిన ఇద్దరు అరెస్ట్

- కోనరావుపేటలో కత్తిపోట్లకు గురైన యువకుడు.. నిందితులు రిమాండ్
- హత్యాయత్నం కేసును ఛేదించిన కోనరావుపేట పోలీసులు ఎస్సై, సిబ్బందికి సీఐ అభినందనలు

కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 17

కోనరావుపేట మండలంలో ప్రేమ వివాహం కక్షతో ఒక వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. రవీందర్ తెలిపారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కోనరావుపేట గ్రామానికి చెందిన దండగుల సురేష్ చెల్లి మరియా, మల్కాపేట గ్రామానికి చెందిన శివరాత్రి అజయ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఈ క్రమంలో ఈ నెల 16న నిందితుడి తాత మరణించడంతో మరియా, అజయ్ దంపతులు కోనరావుపేటకు వచ్చారు. ఆ సమయంలో సురేష్ తల్లి యాదవ్వకు, మరియాకు మధ్య గొడవ జరిగింది. ఈ విషయాన్ని తల్లి తన కుమారుడైన సురేష్‌కు తెలియజేసింది. తన చెల్లి మరియా నిమ్మపల్లికి వెళ్ళిందని తెలుసుకున్న సురేష్, అజయ్‌ను ఎలాగైనా హతమార్చాలని పథకం పన్నాడు. తన స్నేహితుడైన వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణతో కలిసి బైక్‌పై నిమ్మపల్లికి వెళ్లాడు. అక్కడ అజయ్‌ను అడ్డుకుని, తన వద్ద ఉన్న కత్తితో చాతి, కడుపు మరియు వీపు భాగాల్లో తీవ్రంగా పొడిచి పరారయ్యాడు. గాయపడిన అజయ్ బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో



భాగంగా సోమవారం (17.08.2026) నిందితులు దండగుల సురేష్, గోగుల రామకృష్ణలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన బైక్, కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన కోనరావుపేట ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సీఐ రవీందర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కొనరావుపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు: సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సర్పంచ్

- ప్రయాణికుల భద్రతే ధ్యేయం: ప్రమాదకర మలుపులు, జంక్షన్ల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కొనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 17

కొనరావుపేట మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ పంచాయతీ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక మరియు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. రెడ్డి తండా, అజ్మీర




తండా మరియు మర్రిమండ్ల వై-జంక్షన్ ప్రాంతాల్లో ఈ హెచ్చరిక బోర్డులను అమర్చారు. ముఖ్యంగా గ్రామం నుండి సిరిసిల్ల, వేములవాడ తదితర పట్టణాలకు వెళ్లే మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా చేపడుతున్న ఈ భద్రతా చర్యలకు గ్రామస్తులు, వాహనదారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో సంబంధిత అధికారుల సహకారంతో మరిన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

# బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు 200 స్టీల్ గ్లాసులు అందజేసిన గుండ అశోక్ - లతాశ్రీ దంపతులు

- అజోపా విజ్ఞప్తితో వేములవాడ పాఠశాలకు దాతల సహాయం దాతలను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17

వేములవాడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాగిజవా పంపిణీ కొరకు అశోక్ - లతాశ్రీ దంపతులు రూ.6,000 విలువైన 200 స్టీల్ గ్లాసులను విరాళంగా అందించారు. వారి కుమార్తె దీక్షిత - సాయి శ్రవణ్ ల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని, అజోపా (ఆూఘ్రాూ) వేములవాడ యూనిట్ విజ్ఞప్తి మేరకు ఈ సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అజోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోసం తమ యూనిట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోరగానే స్పందించి గ్లాసులను అందజేసిన గుండ అశోక్ దంపతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అజోపా జిల్లా అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్ది సత్యనారాయణ, మంటప హనుమాన్ భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు, మురికి కృష్ణ, గుండ సామంత్ తదితరులు పాల్గొన్నారు. దాతలకు మరియు





అజోపా ప్రతినిధులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# శ్రీ భీమేశ్వరాలయంలో నాగుల పంచమి వేడుకలు.. భక్తులతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

- సంతాన నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు - శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్ల పంచమి రోజున వచ్చే ఈ పండుగ సందర్భంగా ఉదయం నుంచే అభిషేకాలు, అర్చనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగుల పంచమి విశిష్టతను వివరిస్తూ.. శ్రావణ మాసంలో నాగదేవతలను పూజించడం ఎంతో శుభప్రదమని తెలిపారు.



ఇళ్ల వద్ద పుట్ట ఆకారాన్ని పూజించడంతో పాటు సాయంత్రం వేళ గడపలను ముగ్గులతో అలంకరించి పాలు, పసుపు, కుంకుమలతో అర్చనలు చేస్తారని పేర్కొన్నారు. పూజ అనంతరం ఆవుపాలతో కుటుంబ సభ్యుల కళ్ళు, చెవులను శుద్ధి చేసే ఆచారం ఆరోగ్యం, శ్రేయస్సుకు సంకేతమని వివరించారు. ఆలయంలోని సంతాన నాగేంద్ర స్వామికి దంపతులు ప్రత్యేక ఆరాధనలు చేశారు. సంతాన నాగేంద్రుడిని భక్తితో పూజిస్తే సంతాన లేమి సమస్యలు తొలగి సత్సంతానం కలుగుతుందనే నమ్మకం ఉందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో శ్రీమతి రమాదేవి క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద పంపిణీ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. “హర హర మహాదేవ” నినాదాలతో భీమేశ్వరాలయం మార్మోగింది.

# వట్టిమల్లనిమ్మపల్లి మూలవాగు బ్రిడ్జి సమస్యపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

- వరదలతో దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణకు వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట మండలం వట్టిమల్ల / ఆగస్టు 17



వట్టిమల్ల గ్రామ పాలకవర్గం చేసిన వినతికి సానుకూలంగా స్పందించి, వరదల కారణంగా దెబ్బతిన్న వట్టిమల్లనిమ్మపల్లి మూలవాగు బ్రిడ్జి సమస్యను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టిన గౌరవ ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జిపై ప్రతిరోజూ గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఆధారపడి రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో, బ్రిడ్జి దెబ్బతినడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రైతుల వ్యవసాయ కార్యకలాపాలు, ప్రజల రవాణా సౌకర్యాలు ప్రభావితమవడంతో గ్రామ పాలకవర్గం సమస్యను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లింది. ప్రజల సమస్యను వెంటనే గుర్తించి, త్వరితగతిన స్పందించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ముందుకు వచ్చిన శ్రీ ఆది శ్రీనివాస్ గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ స్పందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. ఇట్లు, గుండా వెంకటేష్ గౌడ్
సర్పంచ్, వట్టిమల్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం

# జయవరంకు ‘కరెంట్’ తిప్పలు!





- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం
- వెంటనే 25 కేవీ ఇన్సులేటర్లు మంజూరు చేయాలని డిమాండ్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 17

వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామాన్ని లో-వోల్టేజ్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులపై ఎన్పీడీసీఎల్ (చీూణజూ) అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామ సర్పంచ్ ఏంద్రియాల ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో విద్యుత్ అవసరాలు పెరిగినప్పటికీ, ఇప్పటికీ కేవలం రెండు 15 కేవీ ఇన్సులేటర్లతోనే నెట్టుకొస్తున్నారని తెలిపారు. దీనివల్ల నిత్యం లో-వోల్టేజ్ సమస్య తలెత్తి ఊరిలో ఎప్పుడు కరెంట్ పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. గ్రామంలో తక్షణమే 25 కేవీ ఇన్సులేటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ సంబంధిత ఏఈ (ూాజు)కి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. అధికారుల అలసత్వం కారణంగా పాడి రైతులు, విద్యార్థులు, గృహ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులు స్పందించి జయవరం గ్రామానికి 25 కేవీ ఇన్సులేటర్లను మంజూరు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రామస్తులందరితో కలిసి నిరసన కుడా వెనుకడబోమని హెచ్చరించారు.

# మండల ప్రజావాణికి 18 దరఖాస్తులు





**ముస్తాబాద్ / ఆగస్టు 17 ప్రజా దివాస్**
ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 18 దరఖాస్తులు వచ్చాయని మండల అభివృద్ధి అధికారి లచ్చలు తెలిపారు ఎంపీడీవోకు మూడు ఎమ్మార్వో నాలుగు, మండల వ్యవసాయ అధికారి రెండు ఎం పి ఓ కు మూడు, హోసింగ్ ఐదు ఏ.ఈ ఇరిగేషన్ కు ఒకటి మొత్తము 18 వచ్చాయని సంబంధిత అధికారులు త్వరగా పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ప్రజావాణి విధులకు హాజరు కాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫారుక్, డాక్టర్ ఆఫిజ, ఎం ఏ ఓ అనూష, ఎంఈఓ, పి ఆర్ ఏ ఈ పలువురు అధికారులు పాల్గొన్నారు

# నాగుల పంచమి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు



**ముస్తాబాద్/ ఆగస్టు17 ప్రజా దివాస్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున దేవాలయాల్లో గల పుట్టల వద్ద పాలు పోసి మండలంలోని పిల్లా జెల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు పాలు పెరుగు పూలు పండ్లుతొ ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల పంచాయతీ సందర్భంగా గుడిలలో సందడి నెలకొంది

# 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి వైద్యం అందుబాటులోకి తెవాలి.

**- బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**వీర్నపల్లి ఆగస్టు 17 ప్రజాదివాస్**
రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి లో స్థానిక ఎంపీడీవో శ్రీలేఖ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలోని మారుమూల అటవీ గ్రామాలకు వైద్యం అందాలంటే అందని ద్రాక్షగానే మిగిలినదని అన్నారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలంటే దాదాపు 100 కి మీ దూరం వెళ్లాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వృద్ధులు , గర్భిణులు ఆసుపత్రి కి వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది ఉందన్నారు. రవాణా వ్యవస్థ కూడా అన్నివేళల్లో అందుబాటులో లేక గుండె సంబంధిత వ్యాధులున్న వారు మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, గర్భిణీలు మార్గం మధ్యలోనే ప్రసవాలు అవుతున్నాయి అని అన్నారు. ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినప్పటికీ నిర్లక్ష్యంతో దాని నిర్మాణం చేపట్టలేదు. కావున వెంటనే నిర్మాణం చేపట్టి మండల ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు.

# తడి హిప్పర్గా పంచాయతీ కార్యదర్శిని కొనసాగించాలని గ్రామస్తుల వినతి..

**ప్రజాదివాస్**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడి హిప్పర్గా గ్రామ పంచాయతీ కార్యదర్శిని ప్రస్తుత విధుల్లోనే కొనసాగించాలని కోరుతూ గ్రామస్తులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తులు తమ వినతి పత్రంలో పేర్కొంటూ.. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామ పరిపాలనలో చురుకుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో తలెత్తుతున్న మంచినీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నిబంధనల ప్రకారం అందేలా కార్యదర్శి బాధ్యతగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. వ్యక్తిగత, రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఓపికగా విని, సమస్యలను అర్థం చేసుకుని తన పరిధిలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి విధులను నిబంధనలకు అనుగుణంగా, వ్యక్తిగత అభిప్రాయాలు లేదా రాజకీయ ప్రభావాలకు అతీతంగా నిర్వహించడం ప్రజాస్వామ్య పరిపాలనలో ఎంతో ముఖ్యమని గ్రామస్తులు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం, అర్హత ఆధారంగా అందరికీ సమానంగా వ్యవహరించడం వల్ల కొంతమందికి అసంతృప్తి కలిగినప్పటికీ, దానిని ఉద్యోగి విధుల నిర్వహణలో తప్పిదంగా పరిగణించకూడదని అభిప్రాయపడ్డారు. పంచాయతీ కార్యదర్శిపై ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే, వాటిని వాస్తవ పరిస్థితులు, గ్రామస్తుల అభిప్రాయాలు, కార్యదర్శి పనితీరును సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. గ్రామ పంచాయతీ పరిపాలన సజావుగా కొనసాగడంతో పాటు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు, ప్రభుత్వ పథకాల



ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరేందుకు ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని తడి హిప్పర్గా గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ద్వారా ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం లేదా ఎవరి పట్ల వ్యతిరేకత వ్యక్తం చేయడం తమ ఉద్దేశం కాదని, గ్రామ ప్రజల ప్రయోజనం, గ్రామాభివృద్ధి, పారదర్శకమైన పంచాయతీ పరిపాలన కొనసాగాలనే ఉద్దేశంతోనే తమ అభిప్రాయాన్ని అధికారుల దృష్టికి తీసుకువస్తున్నామని తెలిపారు. కావున తమ వినతిని సానుకూలంగా పరిశీలించి, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని తడి హిప్పర్గా గ్రామ పంచాయతీలోనే కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కామారెడ్డి జిల్లా కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు..

**-కళాకారుల ఐక్యత, సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తాం**

**ప్రజాదివాస్**
కామారెడ్డి జిల్లా కళాకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని కళాకారుల ఐక్యత, సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా రెడ్డి రాజయ్య, నర్సింలు, అధ్యక్షులుగా కాగుల మోహన్ యాదవ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రాము పటేల్, సత్యనారాయణ, దేవా గౌడ్, సెక్రటరీగా పల్లె నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా సురేందర్ బాధ్యతలు స్వీకరించారు. సంయుక్త కార్యదర్శులుగా యాదగిరి గౌడ్, రెడ్డి స్వప్న, మమ్మద్ మైను, నవీన్ రావు, కోశాధికారిగా దప్పు స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శంకర్ గౌడ్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారుడిగా లక్ష్మణ్, సలహాదారులుగా స్వప్న, సంధ్య, నవీన్,



సాయిలు, రాజయ్య కొనసాగనున్నారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి నూతన అధ్యక్షుడు కాగుల మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో జిల్లాలోని కళాకారుల సమస్యలను గుర్తించి, వారి హక్కులు, సంక్షేమం, ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తామని తెలిపారు. కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు, గౌరవం లభించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కళాకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి కళాకారుడికి అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కళాకారుల ఐక్యతే సంఘానికి బలమని పేర్కొన్నారు. జిల్లాలోని కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని కాగుల మోహన్ యాదవ్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యుల సమిష్టి సహకారంతో కామారెడ్డి జిల్లా కళాకారుల సంఘాన్ని ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కళాకారుల ఐక్యత కళాకారుల సంక్షేమం కళాభివృద్ధి అనే లక్ష్యంతో సంఘం ముందుకు సాగుతుందని తెలిపారు.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసును ఛేదించిన భిక్నూర్ పోలీసులు..

**-ఇద్దరు నిందితుల అరెస్ట్**
**-మూడు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన భిక్నూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్**

**ప్రజాదివాస్**
భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహనాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి మూడు చోరీ చేసిన ద్విచక్ర వాహనాలతో పాటు మూడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భిక్నూర్ మండలం అరేపల్లికి చెందిన రస్మాయి రమేష్ రావు తన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 13వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటలకు రమేష్ రావు అన్న రస్మయ్య రాజు, భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద గ్లామర్ ద్విచక్ర వాహనం టీఎస్ 16 ఈడి9299ను పార్కింగ్ చేసి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం 5.30 గంటలకు తిరిగి వచ్చి చూడగా వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు వాహనాన్ని చోరీ చేసి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు



చేసిన భిక్నూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో భిక్నూర్ టోల్ గేట్ వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులుశివరాత్రి శంకర్, తండ్రి సిద్దరములు, శివాయిపల్లి, రాజంపేట మండలం. శివరాత్రి కృష్ణ, తండ్రి సిద్దరములు, శివాయిపల్లి, రాజంపేట మండలం. పోలీసుల విచారణలో నిందితులు ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద ప్యాషన్ ప్లస్ (ఏపీ10 ఏపీ0322), అహ్మద్ కాలేజ్ సమీపంలో గేట్ తాళం పగలగొట్టి గ్లామర్ (టీఎస్ 16 ఇడి 9299), అలాగే గతంలో బజాజ్ బాక్సర్ (ఏపీ29సి 7122) వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్నవి: ప్యాషన్ ప్లస్ ఏపీ10ఏపీ0322 గ్లామర్ టీఎస్16 ఇడి 9299 బజాజ్ బాక్సర్ ఏపీ 29సి7122 గివా కీప్యాడ్ మొబైల్ ఫోన్ రెడ్మీ మొబైల్ ఫోన్ జియోనీ మొబైల్ ఫోన్ నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన భిక్నూర్ ఎస్ఐ ఎస్. అనిల్‌తో పాటు పోలీసు సిబ్బందిని కామారెడ్డి ఎస్పీ అభినందించారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
18-08-2026

# కామారెడ్డి పట్టణంలో వైభవంగా నాగుల పంచమి వేడుకలు..



ప్రజాదివాస్
కామారెడ్డి పట్టణ కేంద్రంలోని వీక్లీ మార్కెట్‌లో గల పోచమ్మ ఆలయం వద్ద సోమవారం నాగుల పంచమి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా మహిళలు తెల్లవారుజామునే పుట్టల వద్దకు చేరుకుని పసుపు, కుంకుమలతో పూజలు చేసి ఆవుపాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత తమ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు వేడుకున్నారు.నాగుల పంచమి సందర్భంగా పలువురు దాతలు భక్తులకు ఆవుపాలను వితరణ చేశారు. పుట్టల వద్ద మహిళల సందడి, పూజా కార్యక్రమాలతో పండగ వాతావరణం నెలకొంది. పూజల అనంతరం భక్తులు పుట్టల నుంచి ఇళ్ల వరకు పేలాలు చల్లుకుంటూ నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు.నాగుల పంచమి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# వాసర్ గ్రామంలో ఘనంగా మేతరి గాంధీ కుమారుడి తొట్టెల వేడుక



ప్రజాదివాస్
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం. వాసర్ గ్రామంలో మేతరి గాంధీ కుమారుడి.తొట్టెల (బరసాల) కార్యక్రమం అత్యంత వైభవంగా. బంధుమిత్రుల కొలహాలు నడుమ ఘనంగా జరిగింది. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులు. గ్రామ పెద్దలు తరలివచ్చారు. రాజకీయ గ్రామ పెద్దలు ఈ శుభకార్యానికి (టిఆర్ఎస్ ) ముఖ్య. నాయకులతోపాటు స్థానిక గ్రామ పెద్దలు ఇతర గ్రామాల ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా. శివాజీ రావు. పోలీస్ పాటిల్.గోపాల్ రెడ్డి తదితరులు విచ్చేసి నూతన శిశువును ఆశీర్వదించారు మేతరి.గాంధీ కుటుంబ సభ్యులకు.తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల ఆత్మీయ సందడి రాజకీయ ప్రముఖులతో పాటు కుటుంబానికి చెందిన అన్నదమ్ములు అక్క చెల్లెల్లు బావ బామ్మర్దులు మరియు ఇతర ఆత్మీయ బంధువులు అందరూ ఏకమై వేడుకల్లో సందడి చేశారు సాంప్రదాయ ఆచారాల ప్రకారం పాటలు పాడుతూ పసిబిడ్డను. వెదురు తొట్టె ( ఉయ్యాల) లో ఏసీ ఆనందోత్సహాల మధ్య ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# 22వ తిరుమల మహాపాదయాత్రలో గౌరవ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , గౌరవ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్



ప్రజాదివాస్
పట్టణంలోని మహాకాళి ఆలయం నుండి తిరుమల పాదయాత్రను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.22వసారి మహాపాదయాత్ర చేస్తున్న భక్తులతో పాటు, కృష్ణారెడ్డిపేట గ్రామం నుండి 6వసారి సీసాల రాజు గారితో కలిసి పాదయాత్ర చేస్తున్న మాణిక్యం గారిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ పాదయాత్ర విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో సాగాలని ఆకాంక్షించారు.

# జనగణనలో కులగణన చేర్చాలి..

**– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు**

ప్రజాదివాస్
దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో బీసీల కులగణనను కూడా చేర్చి, శాస్త్రీయంగా బీసీల జనాభా లెక్కలను తేల్చాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఏడాది ఏప్రిల్ 1న ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో జాతీయ జనగణనలో బీసీ కులగణనను చేపడతామని కేంద్ర మంత్రులు ప్రకటించారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం కులగణన నిర్వహిస్తామని ప్రకటించారని తెలిపారు. అయితే ఈ నెల 14న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో బీసీ కులగణనకు సంబంధించిన స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేస్తోందని నీల నాగరాజు ఆరోపించారు. ఇకనైనా బీసీలకు ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించి, కులాల వారీగా శాస్త్రీయ పద్ధతిలో జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా ఎంత ఉందో ఖచ్చితంగా తెలితేనే జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బీసీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా హక్కులు, అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే బీసీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నీల నాగరాజు హెచ్చరించారు.అలాగే మహిళా రిజర్వేషన్



బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించిన తర్వాతే బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళలకు కూడా జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రశాంత్, రాజేందర్, నవీన్, సురేష్, నితిన్, శ్రీధర్, పవన్, సంతోష్, విక్రమ్, రమేష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై జరిగే గీతన్న సభను జయప్రదం చేయండి..

**– పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి**

ప్రజాదివాస్
కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 2న మానుకోట నుంచి ప్రారంభమైన గీతన్న చైతన్య యాత్ర ఆగస్టు 18న ట్యాంక్ బండ్‌కు చేరుకోనుందని, అక్కడ నిర్వహించే గీతన్న సభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు.కల్లుగీత కార్మిక సంఘం ఎన్నో ఏళ్లుగా చేస్తున్న పోరాటంలో భాగంగా ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించి విగ్రహాన్ని ఏర్పాటు



చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత వృత్తి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలని, గీత వృత్తిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ప్రతి గ్రామంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమిని కేటాయించాలని, కల్లు డిపో షాపుల నిర్మాణానికి సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.గీత వృత్తి రక్షణ, గీత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రేపు ట్యాంక్ బండ్‌పై జరిగే గీతన్న సభలో గీత కార్మికుల సమస్యలు, వృత్తి రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.గీత కార్మికులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గీతన్న సభను విజయవంతం చేయాలని సైదగౌని వెంకట్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, రాజా గౌడ్, స్వామి గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ అరెస్టులతో నిరసనలు, ధర్నాలు ఆపలేరు : మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్..

ప్రజాదివాస్
హౌస్ అరెస్టులు, అక్రమ అరెస్టులతో ప్రజా నిరసనలు, ధర్నాలను ఆపలేరని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు జాజాల సురేందర్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయడాన్ని నిరసిస్తూ లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్న నిరసన, ధర్నా కార్యక్రమానికి హాజరయ్యేందుకు సురేందర్ బయలుదేరుతుండగా పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉన్న సురేందర్‌ను లింగంపేట్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆయనను గృహనిర్బంధం చేసేందుకు పెద్ద సంఖ్యలో పోలీసులు కార్యాలయం చుట్టూ మోహరించారని తెలిపారు.ఈ సందర్భంగా జాజాల సురేందర్ మాట్లాడుతూ.. పోలీసుల హౌస్ అరెస్టులు, కేసులు, అరెస్టులతో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన గుండెలు తమవని, కేసులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.“కేసులేనా.. అరెస్టులేనా తెలంగాణ కోసం ఆనాడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన గుండెలు ఇవి. మీ కేసులకు భయపడే గుండెలు కాదు మావి. పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప” అని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తమను ఎంతగా



అణచివేయాలని ప్రయత్నిస్తే అంతకంటే బలంగా ప్రజల తరఫున పోరాడుతామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. హౌస్ అరెస్టులు, పోలీసుల ఆంక్షలతో ప్రజాస్వామ్య నిరసనలను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నా..

ప్రజాదివాస్
బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద కుటుంబాలపై ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేద ఆడబిడ్డలకు లబ్ధి చేకూరిందని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను కొనసాగించాలని, వాటిని రద్దు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సంబంధించిన రైతు బీమా ఇన్సూరెన్స్ డబ్బులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజావాణి కార్యక్రమంలో తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అధికారులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మన రేపటికోసం... 'ఫౌజీ'

'స్వాతంత్ర్యానికి ముందు... మనం ఈ వేడుక చేసుకోవడానికి ముందు... అదొక యుద్ధం! మన రేపటి కోసం పోరాడిన ప్రతి సైనికుడి స్ఫూర్తికి వందనం...' అంటూ 'ఫౌజీ' బృందం శనివారం ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ పోస్టర్‌లో రక్తసిక్తమైన దేహం, చేతుల్లో ఆయుధాలతో కనిపిస్తున్నాడు కథానాయకుడు ప్రభాస్. ఈ పోస్టర్‌తోపాటుగా విడుదల తేదీపై మరోసారి స్పష్టతనిచ్చింది చిత్రబృందం. ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఇమాన్వి కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. టీ సిరీస్ సంస్థ సమర్పిస్తోంది. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా డిసెంబరు 3న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భానుచందర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'పొలిమేర 3'లో అర్జున్



ఇటీవలే 'బ్లాస్ట్' సినిమాతో విజయాన్ని అందుకున్నారు నటుడు అర్జున్. ఇప్పుడాయన 'పొలిమేర 3'లో ప్రధాన పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2' విజయాల తర్వాత ఈ ఫ్రాంచైజీలో అనిల్ విశ్వనాథ్ తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. వంశీ నందిపాటి, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సత్యం రాజేశ్, కామాక్షి భాస్కర్ల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శనివారం అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రంలోని తన పాత్రని రివీల్ చేశారు. ఆయనిందులో విరావి అనే శక్తిమంతమైన పాత్రలో అలరించనున్నట్లు పోస్టర్‌తో స్పష్టత ఇచ్చారు.

# తెలుసా నీకు.. నేనే వినాశనం




"విక్టర్ ఎప్పుడూ అందరికంటే తెలివైనవాడు. ఒకప్పుడు ఆయన ప్రపంచమే వేరు. కానీ ఇప్పుడు అతను ప్రేమించినవన్నీ తనకు దూరమయ్యాయి. ఆయన బాధలో ఉన్నాడని తెలుసు. కానీ మానసికంగా పూర్తిగా కుంగిపోయాడని గ్రహించలేకపోయాను" అంటూ 'అవెంజర్స్: డూమ్స్‌డే' ప్రపంచాన్ని పరిచయం చేసింది చిత్రబృందం. సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకున్న హాలీవుడ్ ఫ్రాంచైజీల్లో 'అవెంజర్స్' ముందు వరుసలో ఉంటుంది. ఇందులో భాగంగా రాబోతున్న చిత్రమిది. రుస్సో బ్రదర్స్ తెరకెక్కిస్తున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, ఆంథోనీ మాకీ, క్రిస్ ఇవాన్స్, క్రిస్ హేమ్స్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబరు 18న థియేటర్లలోకి రాబోతుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా నుంచి వీడియోను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. "తెలుసా నీకు.. నరకమే నన్ను చూసి వణుకుతుంది. ఎందుకంటే నేనే వినాశనం" అంటూ సాగుతోన్న ఈ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించనున్నారు రాబర్ట్.

# బాధలో ఉన్నప్పుడు గుర్తొచ్చే మొదటి వ్యక్తి ఆయనే: అనుపమ పరమేశ్వరన్





నటి అనుపమ పరమేశ్వరన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను కష్టకాలంలో ఉంటే.. సినీ పరిశ్రమ నుంచి ఇద్దరు హీరోలు ఎంతో అండగా నిలుస్తారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ అని తెలిపారు."నేను డల్‌గా ఉన్న ప్రతిసారీ దుల్కర్ నుంచి నాకు మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతుంటాను. అలా దుల్కర్‌తో కాసేపు మాట్లాడితే నా బాధంతా పోతుంది. ఆయన తర్వాత నేను అంతగా నమ్మే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్" అని ఆమె తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో అనుపమ తన గత ప్రేమ కథ గురించి కూడా మాట్లాడారు. మాజీ ప్రియుడి చేతిలో తాను ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి వివరించారు. "నార్సిసిస్టిక్ అబ్యూస్ (మానసిక వేధింపుల) అనేది చాలా సైలెంట్‌గా జరుగుతుంది. అలాంటి వాళ్లు ఎప్పుడూ ఇతరులను తమ కంట్రోల్‌లో ఉంచుకోవాలని చూస్తారు" అని అనుపమ పేర్కొన్నారు. గతంలో దుల్కర్, అనుపమ కలిసి 'జోమోంటే సువిశేషంగల్' అనే మలయాళ చిత్రంలో నటించారు. ఇక దుల్కర్ సల్మాన్ నటించిన తాజా చిత్రం 'ఐయామ్ గేమ్' సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రష్మిక కామెంట్ నా వ్యక్తిత్వాన్ని మార్చదు..: యశ్





నటి రష్మిక గతంలో తనపై చేసిన ఓ కామెంట్‌పై పాన్ ఇండియా స్టార్ యశ్ స్పందించారు. 2017లో ఓ ఇంటర్వ్యూలో రష్మిక.. యశ్‌ను ఉద్దేశించి 'మిస్టర్ షో ఆఫ్' అని కామెంట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై యశ్ తనదైన శైలిలో తాజాగా బదులిచ్చారు."ఆమె ఏ ఉద్దేశంతో అలా అన్నారో నాకు తెలియదు. అప్పట్లో తను ఇండస్ట్రీకి కొత్త. కొన్ని టీవీ షోలలో యాంకర్లు 3-4 ఆప్షన్లు ఇచ్చి ఏదో ఒకటి ఎంచుకోమంటారు. ఆ ఆప్షన్లలో నాకు ఇది సరిపోతుందని రష్మిక భావించి ఉండొచ్చు. నేను మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. ఎవరి అభిప్రాయం వాళ్లది. అయినా, ఒకరి అభిప్రాయం నా వ్యక్తిత్వాన్ని ఎప్పటికీ నిర్ణయించలేదు. ఇతరుల దృష్టికోణాన్ని బట్టి నా క్యారెక్టర్ మారదు" అని యశ్ స్పష్టం చేశారు. అలాగే తన అభిమానులను ఉద్దేశించి.. "సహ నటీనటులను గౌరవించని వారు నా అభిమానులు కారు" అని చెప్పారు. ఇక, రష్మిక వ్యాఖ్యలపై అప్పట్లో యశ్ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ట్రోల్ చేయడంతో.. ఆమె బహిరంగంగా క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం యశ్ 'టాక్సిక్' సినిమా విడుదలకు సిద్ధమవుతున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌లోని కొన్ని సన్నివేశాలపై వస్తున్న విమర్శలకు యశ్ బదులిస్తూ.. "నేను అశ్లీలతను ప్రోత్సహించను. ఇది ఇప్పటి యువత కోసం తీసిన సినిమా" అని వివరణ ఇచ్చారు. ఈ చిత్రం ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు నితేశ్ తివారీ తెరకెక్కిస్తోన్న భారీ చిత్రం 'రామాయణ' లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు.

# 'రామాయణ' ట్రైలర్‌కి చైనాలో అద్భుతమైన స్పందన!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' . నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా చైనాలో ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌ను చూసిన చైనా ప్రేక్షకులు హాలీవుడ్, చైనీస్ భారీ చిత్రాలతో దీన్ని పోలుస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.రామాయణ ట్రైలర్ చైనాలో విడుదలైన కొన్ని గంటల్లోనే పది లక్షలకు (ఒక మిలియన్) పైగా వ్యూస్ సాధించింది. సినిమా విజువల్స్, మేకింగ్ బాగున్నాయంటూ వేల సంఖ్యలో నెటిజన్‌లు కామెంట్లు పెడుతున్నారు. అలాగే కొందరు చైనా ప్రేక్షకులు.. ఈ చిత్రాన్ని హాలీవుడ్ భారీ ఎపిక్ సినిమా 'ది ఒడిస్సీ'తో పోల్చుతున్నారు. సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్ ఆకర్షిస్తున్నాయని పోస్టులు పెడుతున్నారు. ఇక, ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్ నటిస్తున్న విషయం తెలిసిందే. సన్నీ డియోల్, అరుణ్ గోవిల్, లారా దత్తా, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం ఈ ఏడాది దీపావళి కానుకగా, నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా అట్టహాసంగా విడుదల కానుంది.

# అలాంటి హీరోలు కొద్దిమందే... అందులో సూర్య ఒకరు!: త్రివిక్రమ్



"ప్రేక్షకులు మా సినిమాపై చూపుతున్న ఆదరణతో.. కుటుంబ కథలు ఎంత ముఖ్యమైనవో చిత్ర పరిశ్రమలో ఉన్న మా అందరికీ మరోసారి బలంగా గుర్తు చేసినట్టైంది" అన్నారు సూర్య. ఆయన కథానాయకుడిగా... వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రమిది. మమితా బైజు కథానాయిక. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ ముఖ్యపాత్రలు పోషించారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో విజయోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి చిత్ర దర్శకుడు మాట్లాడుతూ "సూర్య ఈ సినిమాని తన భుజాలపై మోశారు. మిగతా నటులు, సాంకేతిక బృందం గొప్ప సహకారం అందించార"న్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ "నా హృదయానికి దగ్గరైన కథ ఇది. ఇలాంటి సమయంలో ఈ సినిమాని కష్టపడి తీసి విజయవంతం చేసినందుకు బృందం అంతటినీ అభినందిస్తున్నా. సూర్యతో నేనొక సినిమా చేయాలి. కానీ నేను ఆయనకు నచ్చే కథని చెప్పలేకపోయా (నవ్వుతూ). త్వరలోనే ఆయనతో కలిసి పనిచేస్తానని నమ్ముతున్నా. సూర్యతో సినిమా చేయమని నా భార్య నుంచి డిమాండ్ ఉంది. తను ఆయనకి పెద్ద అభిమాని. ఆడవాళ్లు అంత సులభంగా ఇష్టపడరు, ఇష్టపడితే మాత్రం జీవితాంతం వదిలిపెట్టరు. అలాంటి హీరోలు కొద్దిమందే ఉంటారు. అందులో సూర్య ఒకరు. భారతదేశంలో ఇద్దరే హీరోలకు వయసు వెనక్కి వెళుతుంది, ఒకరు సూర్య, ఇంకొకరు మహేశ్. సంక్లిష్టమైన తన పాత్రని చాలా బాగా చేశారు సూర్య. ఆయన నటించిన సినిమా నిర్మాణంలో మేం కూడా భాగం కావడం ఆనందంగా ఉంది. దర్శకుడిగా నా పేరు చూసుకోవడం ఇంకా ఇష్టం. ఒకే ఏడాది భిన్నమైన 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాలు చేసి మెప్పించారు సూర్య. ఆయన దగ్గర్నుంచి నేర్చుకోవల్సింది ఎంతో ఉంది. సూర్య, కార్తీ తెలుగు హీరోలు అయిపోయారు. ఇప్పుడు తెలుగు, తమిళం, హిందీ అనే తేడాలు లేవు. అంతా ఒక్కటే అయ్యింది. భాష, ప్రాంతీయ పరమైన హద్దులు లేవు. ఇకపై అలాంటి చిన్న చిన్న విషయాలు మాట్లాడొద్దు. ప్రపంచం అనే వేదికపై మన భారతీయ సినిమాల తాలూకు సత్తా చాటాల్సిన సమయం ఇది. ఆ దిశగానే మనం పనిచేస్తున్నాం. ఆ ప్రయాణంలో ఇది మరొక చిత్రంగా భావిస్తూ, ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు. సూర్య మాట్లాడుతూ "వ్యక్తిగత అనుబంధాలతో కూడిన కుటుంబ కథలు చాలా ముఖ్యమైనవి. త్రివిక్రమ్ సర్ మొదట్నుంచీ ఈ కథల్ని తెరకెక్కిస్తున్నారు. ఇకపై ఈ కథలతో మరిన్ని సినిమాలు వస్తాయి. ఇలాంటి విజయాల్ని అమ్ముడైన టిక్కెట్లతో ముడిపెట్టలేం. నవ్వులు, కన్నీళ్లని లెక్కల్లో చూపించగలమా? ఈ సినిమా గురించి ప్రేక్షకులు ఎంతగా చర్చిస్తున్నారనేది ముఖ్యం. ఇలాంటి ఓ మంచి కథని, అందమైన పాత్రల్ని రాసి ప్రేక్షకుల్ని మెప్పించినందుకు వెంకీకి కృతజ్ఞతలు. తొలి రోజుతో పోలిస్తే రెట్టింపు స్థాయిలో వసూళ్లు, తెలుగు రాష్ట్రాల్లో అదనంగా ప్రదర్శనలు వేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా ఒక భావోద్వేగం" అన్నారు. ఈ కార్యక్రమంలో రవీనాటాండన్, సునీల్ రెడ్డి, వైవా హర్ష, నిర్మాత నాగవంశీ తదితరులు పాల్గొన్నారు.